TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-181 | పేజీలు:-4 | ఆదివారం 13-06-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిన అంగన్వాడీలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్!

- వారి స్థానంలో కొత్త నియామకాలు జరగకపోతే తిరిగి విధుల్లోకి అవకాశం
- అంగన్వాడీల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని మంత్రి సీతక్క వెల్లడి
- వేలాది మంది కార్యకర్తలు, సహాయకులకు లభించిన భరోసా



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ పదవులకు రాజీనామా సమర్పించి, ఎన్నికల్లో ఓటమి చెందిన అంగన్వాడీ టీచర్లు, సహాయకులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. సదరు పోస్టుల్లో ఇప్పటి వరకు కొత్త నియామకాలు జరగని పక్షంలో, - మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం

- సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
- ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న - మిగతా 2 లో

## మీనాక్షి నటరాజన్ వివాదంపై సీఎం రేవంత్ ఫైర్ ఇది బీజేపీ కుట్ర

- ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాజ్యసభ ఎన్నికలు,
- మీనాక్షి నటరాజన్ నామినేషన్ వివాదం, బీజేపీ వైఖరి, పవన్ కళ్యాణ్ రాజకీయ భవిష్యత్తు,
- తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టులు, మహారాష్ట్రతో భూవివాద పరిష్కారం వంటి పలు కీలక అంశాలపై స్పందించారు.
- ఎన్నికల పిటిషన్ దాఖలు చేస్తామని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు.




ఢిల్లీ పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా రాజ్యసభ ఎన్నికలు, బీజేపీ వైఖరి, కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ వివాదం, తెలంగాణ అభివృద్ధి అంశాలపై ఆయన స్పందించారు. రాజ్యసభ ఎన్నికల సందర్భంలో బీజేపీ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఓట్ల దోపిడీకి పాల్పడిందని విమర్శలు ఎదుర్కొన్న బీజేపీ, ఇప్పుడు సీట్ల దోపిడీకి ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియా తరహా రాజకీయ ధోరణులను

## యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!


- ఇరాన్‌తో ఒప్పందం కొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశం
- నెతన్యాహుకు ట్రంప్ ఫోన్‌లో స్పష్టమైన సందేశం
- 60 రోజుల కాల్పుల విరమణకు ప్రతిపాదనలు
- హార్మూజ్ జలసంధి పునఃప్రారంభం ప్రతిపాదన
- అణు కార్యక్రమంపై ఇరాన్‌తో మరిన్ని చర్చలు



ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెరపడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. - మిగతా 2 లో

## మరో భారతీయ నౌకపై దాడి జరిగిందా?

- 'ఎంటీ లియాకీ ఫ్రీడమ్'పై దాడి జరగలేదన్న విదేశాంగ శాఖ
- నౌక సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడి
- ఒమన్ తీరంలో ఇటీవల పలు నౌకలపై దాడుల నేపథ్యంలో అప్రమత్తత
- భారతీయ నావికుల భద్రతపై కేంద్రం చర్యలు



ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న మరో వాణిజ్య నౌకపై దాడి జరిగిందన్న వార్తలను కేంద్ర విదేశాంగ శాఖ ఖండించింది. 'ఎంటీ లియాకీ ఫ్రీడమ్' నౌకపై దాడి జరిగిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని స్పష్టం చేసింది. - మిగతా 2 లో

## అఖిలేష్ యాదవ్ కుమార్తెపై ట్రోలింగ్

తీవ్రంగా స్పందించిన సీఎం యోగి



- అఖిలేష్ యాదవ్ కుమార్తెపై సోషల్ మీడియాలో ట్రోలింగ్
- తీవ్రంగా ఖండించిన యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్
- ట్రోలర్స్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులకు ఆదేశం
- రామమందిర విరాళాలపై అఖిలేష్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పరిణామం

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తన రాజకీయ ప్రత్యర్థి, - మిగతా 2 లో

## 2029 లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండి' కూటమి ఆల్రెడీ గెలిచేసింది

- 2029 ఎన్నికలపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- ఇండి కూటమిలో లోక్?సభ ప్రతిపక్షనేత స్పీచ్
- పోటీలో గెలవడానికి నిష్పక్షపాతమైన ఎన్నికలే లేవని వ్యాఖ్యలు!




2029 ఎన్నికలపై లోక్ సభ ప్రతిపక్షనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఇండియా' కూటమి 2029 ఎలక్షన్స్?లో ఇప్పటికే విజయం సాధించిందని అన్నారు. గత సోమవారం ఢిల్లీలో

## జీ7 వేదికగా మోదీ, ట్రంప్ భేటీ ఈ నెల 17న కీలక చర్చలు



- జీ7 సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, ట్రంప్ భేటీ
- జూన్ 17న ఫ్రాన్స్‌లో ఇరువురు నేతల సమావేశం
- ద్వైపాక్షిక వాణిజ్యం, ప్రాంతీయ భద్రతపై చర్చల అంచనా
- భారత నావికుల మృతి సహా పలు ఉద్రిక్తతల నడుమ ఈ భేటీ

భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్రాన్స్‌లో సమావేశం- మిగతా 2 లో

## తుని బాలిక అదృశ్యం ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా

ఆధారం అనుకున్న పెంపుడు కుక్క మృతి



- వారం రోజులు గడిచినా ఆచూకీ లభించకపోవడంతో తీవ్రత పెంచాలని ఆదేశం
- గాలింపు చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాల సేవలు వినియోగించుకోవాలని సూచన
- ఇప్పటికే 400 మంది సిబ్బందితో గాలిస్తున్నట్లు పవన్‌కు వివరించిన ఎస్పీ
- అటవీ నిపుణుల సాయంతో పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా జల్లెడ పట్టాలని సలహా

కాకినాడ జిల్లా, తుని మండలం సీహెచ్ అగ్రహారంలో వారం రోజుల క్రితం అదృశ్యమైన బాలిక - మిగతా 2 లో

## ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు

వేలాది ఉద్యోగాలు: మంత్రి టీజీ భరత్



- పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్న భరత్
- కర్నూలులో నిర్వహించిన జాబ్‌మేళాలో 19 కంపెనీలు పాల్గొన్నాయని వెల్లడి
- రిలయన్స్, అగస్త్య సంస్థలను కర్నూలుకు తీసుకువచ్చామన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని - మిగతా 2 లో

## పెట్టుబడులే లక్ష్యం రేపు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- సింగపూర్ పర్యటనలో కీలక భేటీలు
- సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- అమరావతి నిర్మాణంపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు
- 2026 సీఐఐ భాగస్వామ్య సదస్సు రోడ్‌షోలో పాల్గొననున్న ముఖ్యమంత్రి




ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14 నుంచి సాగే ఈ పర్యటనలో రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు సమీకరించడంపై

## ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు

మొదటి పేజీ తరువాయి – ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, వీటి ద్వారా వేలాది మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈరోజు కర్నూల్‌లో పర్యటించిన మంత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొని మీడియాతో మాట్లాడారు. కర్నూల్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో 19 కంపెనీలు పాల్గొన్నాయని, మొత్తం 1,460 ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఒక వ్యక్తికి ఉద్యోగం లభిస్తే ఆ కుటుంబమంతా సంతోషంగా ఉంటుందని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్‌మేళాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో పెట్టుబడులను ఆకర్షించి ఉపాధి అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఓర్వకల్లుకు ఎన్నడూ లేనంతగా పరిశ్రమలు వస్తున్నాయని, రిలయన్స్, అగస్త్య సంస్థలను కర్నూలుకు తీసుకువచ్చామని వెల్లడించారు. జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీ మరో రూ.6 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు అమలైతే ఆంధ్రప్రదేశ్ ప్రపంచస్థాయి అభివృద్ధి సాధిస్తుందని మంత్రి భరత్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## పెట్టుబడులే లక్ష్యం రేపు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి – ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇందుకోసం రేపు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనకు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో పాటు ఆ దేశ ఉప ప్రధాని, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, హోం మంత్రి షణ్ముగమ్ వంటి కీలక నేతలతో సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను వారికి వివరించనున్నారు. తొలుత సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అయి పర్యటన అజెండాపై చర్చిస్తారు. పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు గూగుల్ క్లౌడ్, జీఐసీ, వైసీహెచ్ లాజిస్టిక్స్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ కానున్నారు. స్టార్టప్ వెంచర్ క్యాపిటలిస్టులతో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ అధ్యక్షుడితోనూ సమావేశమై విద్యా రంగంలో భాగస్వామ్యంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన అంశం రాజధాని అమరావతి. రాజధాని మాస్టర్ ప్లాన్ రూపొందించిన సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధులతో అమరావతి ప్రణాళికపై ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. పర్యటనలో భాగంగా 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం 2026లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏర్పాటు చేసిన బిజినెస్ రోడ్‌షోలో చంద్రబాబు పాల్గొంటారు. పర్యటన ముగించుకుని 16న రాత్రి 10 గంటలకు ఆయన తిరిగి స్వదేశానికి రానున్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిన అంగన్వాడీలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్!

మొదటి పేజీ తరువాయి – వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జూన్ 13న అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలనే ఆకాంక్షతో ఉద్యోగాలను సైతం త్యాగం చేసిన అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సదరు స్థానాలు ఖాళీగా ఉన్న పక్షంలో వారిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ నిర్ణయంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందిస్తూ, అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35,781 అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తూ, ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైన వారికి తిరిగి ఉపాధి లభించనుంది. ఇది వారి జీవనోపాధికి భరోసా కల్పించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో అమలవుతున్న పౌష్టికాహార కార్యక్రమాలు నిరంతరాయంగా, సమర్థవంతంగా కొనసాగేందుకు దోహదపడనుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం

మొదటి పేజీ తరువాయి – వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రాజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## అఖిలేష్ యాదవ్ కుమార్తెపై ట్రోలింగ్

మొదటి పేజీ తరువాయి – సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుమార్తె అదితి యాదవ్‌పై సామాజిక మాధ్యమాల్లో జరుగుతోన్న అనుచిత ప్రచారాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ విభేదాలు ఎలా ఉన్నా, ఏ కుమార్తెకూ ఇటువంటి అవమానం జరగకూడదని స్పష్టం చేస్తూ, దీనికి బాధ్యులైన వారిపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. అయోధ్య రామమందిరానికి వచ్చిన విరాళాల నిర్వహణపై అఖిలేష్ యాదవ్ ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. భక్తులు సమర్పించిన కోట్లాది రూపాయల విరాళాలు గల్లంతయ్యాయని, ఇది ఆలయ ట్రస్టుకు సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను సాకుగా తీసుకుని కొందరు అఖిలేష్ కుమార్తెను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ ప్రారంభించారు. అదితి యాదవ్ రూ. 7 కోట్లు దొంగిలించి, తన స్నేహితుడితో కలిసి నైజీరియాకు పారిపోయిందంటూ మార్ఫింగ్ చేసిన చిత్రాలు, ఏఐ–జనరేటెడ్ ఫోటోలతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారు. దీపిక రస్తోగి అనే నెటిజన్ అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, అఖిలేష్ యాదవ్ కూతురు తన ఇంట్లోనే రూ. 7 కోట్లు అపహరించి నైజీరియాలో ఉంటున్నారని, కానీ మాజీ సీఎం మాత్రం అయోధ్య రామమందిరం నిధుల గురించి మాట్లాడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. అఖిలేష్ కూతురుని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ దాడిని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై కాన్పూర్, ప్రతాప్‌గఢ్‌లలో పోలీసులు ఇప్పటికే పలువురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మహిళల గౌరవానికి భంగం కలిగించడం, ఫోర్జరీ వంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. శనివారం అజంగఢ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి యోగి మాట్లాడుతూ, "ఈ పోస్టుల గురించి తెలిసిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించాను. ఎవరి కుమార్తె అయినా మన కుమార్తెతో సమానమే. ప్రతి ఆడపిల్ల కూడా మన కూతురు వంటిదే అనే సంస్కారంతో మనం పెరిగాం" అని పేర్కొన్నారు. అదితిని సోషల్ మీడియాలో లక్ష్యంగా చేసుకోవడాన్ని సమాజ్‌వాదీ పార్టీ నేతలు కూడా తీవ్రంగా ఖండించారు.

## మరో భారతీయ నౌకపై దాడి జరిగిందా?

మొదటి పేజీ తరువాయి – నౌక మాస్టర్‌తో నేరుగా మాట్లాడిన తర్వాతే ఈ విషయాన్ని నిర్ధారించామని తెలిపింది. కొన్ని రోజులుగా హర్మూజ్ జలసంధి పరిసరాల్లో వరుసగా వాణిజ్య నౌకలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఈ వార్తలు ఆందోళన కలిగించాయి. అయితే 'లియాకీ ఫ్రీడమ్' నౌకలోని సిబ్బంది అంతా క్షేమంగానే ఉన్నారని, ఎలాంటి దాడి జరగలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. అంతకుముందు ఈ నౌకతో కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా సంబంధాలు ఏర్పడకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఫార్వర్డ్ సీమన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా కూడా నౌకతో నేరుగా సంప్రదింపులు జరపలేకపోయామని తెలిపింది. అయితే నౌక కదలికలను ట్రాక్ చేస్తున్నామని, అది నిర్దిష్ట స్థానంలో సురక్షితంగానే ఉన్నట్లు గుర్తించామని పేర్కొంది. ఒమన్–హర్మూజ్ ప్రాంతాల్లో భారతీయ సిబ్బంది ఉన్న పలు నౌకలపై దాడులు జరిగిన విషయం తెలిసిందే. జూన్ 10న 'ఎంటీ సెట్టిబెల్లో'పై జరిగిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించగా, మరుసటి రోజు 'ఎంటీ జలవీర్'పై దాడి జరిగినప్పటికీ అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత ప్రభుత్వం ఇప్పటికే అమెరికా సహా సంబంధిత దేశాలకు తన నిరసనను వ్యక్తం చేసింది.

# తుని బాలిక అదృశ్యం ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా

మొదటి పేజీ తరువాయి – జ్ఞానేశ్వరి ఆచూకీని వీలైనంత వేగంగా కనుగొనాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై ఆయన శనివారం కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి, గాలింపు చర్యల పురోగతిని సమీక్షించారు. వారం రోజులు గడుస్తున్నా బాలిక ఆచూకీ లభించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, దర్యాప్తును మరింత ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయంపై ఆయన పలుమార్లు పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. ప్రస్తుతం పోలీసు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు నిర్వహిస్తున్న గాలింపు చర్యలకు అదనంగా మరిన్ని బృందాలను రంగంలోకి దించాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ముఖ్యంగా, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) సేవలను కూడా వినియోగించుకోవాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాలిక ఇంటి పరిసరాల్లో దట్టమైన అటవీ ప్రాంతం ఉన్నందున, ఆ ప్రాంతంలో విస్తృతంగా జల్లెడ పట్టాలని తెలిపారు. అడవుల్లో తిరగడంలో నైపుణ్యం ఉన్న నిపుణులు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నైట్ వాచర్లు, బేస్ క్యాంప్ వాచర్ల సహాయం తీసుకోవడం ద్వారా గాలింపును మరింత ప్రభావవంతంగా మార్చాలని సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ చేపడుతున్న చర్యలను డిప్యూటీ సీఎంకు వివరించారు. బాలిక ఆచూకీ కోసం ఇప్పటికే 400 మందికి పైగా సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అత్యాధునిక డ్రోన్ల సహాయంతో అణువణువూ గాలిస్తున్నామని, బాలిక ఇంటి చుట్టుపక్కల ఉన్న 38 సీసీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించామని ఆయన పవన్ కల్యాణ్‌కు తెలియజేశారు. డిప్యూటీ సీఎం ఆదేశాల నేపథ్యంలో గాలింపు చర్యలను మరింత విస్తృతం చేసి, అదనపు బలగాలను సమీకరించి, బాలికను సురక్షితంగా గుర్తించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఉన్నత స్థాయి నుంచి వస్తున్న పర్యవేక్షణతో ఈ కేసు దర్యాప్తులో మరింత వేగం పుంజుకుంది.

**తుని చిన్నారి అదృశ్యం కేసులో ఆధారం అనుకున్న శునకం మృతి**

చిన్నారి జ్ఞానేశ్వరి కేసులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బాలిక ఆచూకీ కనుగొనడంలో పోలీసులకు కీలక ఆధారంగా నిలుస్తుందని భావించిన కుటుంబం పెంపుడు కుక్క మరణించింది. దీంతో ఈ కేసు దర్యాప్తులో పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లయింది. తుని మండలం దొండవాక పంచాయతీ పరిధిలోని సీహెచ్ అగ్రహారంలో నివసిస్తున్న సుంకర గణేష్, భవానీ దంపతుల కుమార్తె జ్ఞానేశ్వరి జూన్ 6వ తేదీన ఇంటి వద్ద ఆడుకుంటూ అదృశ్యమైన విషయం తెలిసిందే. పాపతో పాటు వారి పెంపుడు కుక్క కూడా కనిపించకుండా పోయింది. అయితే, కొన్ని రోజుల తర్వాత ఆ శునకం మాత్రమే తిరిగి ఇంటికి వచ్చింది. దీంతో బాలిక జాడ కోసం పోలీసులు ఆ కుక్కకు జీపీఎస్ ట్రాకర్ అమర్చి దాన్ని వదిలిపెట్టారు. జీపీఎస్ అమర్చిన తర్వాత ఆ శునకం సుమారు 80 నిమిషాల పాటు 8 కిలోమీటర్ల మేర సమీప పొలాలు, అటవీ ప్రాంతంలో తిరిగి, మళ్లీ ఇంటికి చేరుకుంది. కానీ, ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే కుప్పకూలి ప్రాణాలు విడిచింది. రోజుల తరబడి ఆహారం తీసుకోకపోవడం వల్లే అలసటతో అది మరణించి ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, అటవీ శాఖ బృందాలు డ్రోన్ల సహాయంతో విస్తృతంగా గాలిస్తున్నప్పటికీ బాలిక ఆచూకీ లభించలేదు. ఇప్పుడు కీలక ఆధారం అనుకున్న శునకం కూడా మరణించడంతో ఈ కేసు మరింత మిస్టరీగా మారింది. పోలీసులు కిడ్నాప్ సహా ఇతర కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.

# మీనాక్షి నటరాజన్ వివాదంపై సీఎం రేవంత్ ఫైర్ ఇది బీజేపీ కుట్ర

మొదటి పేజీ తరువాయి – అవలంబిస్తున్నట్లు ఆరోపిస్తూ, బీజేపీ నాయకత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌కు సంబంధించి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని సీఎం పేర్కొన్నారు. ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని స్పష్టం చేశారు. కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు నమోదైతే సాధారణ న్యాయ ప్రక్రియలో భాగంగా సమన్లు జారీ అవుతాయని, అలాంటి నోటీసులను నామినేషన్ అఫిడవిట్‌లో పేర్కొనాల్సిన అవసరం లేదని వివరించారు. అయితే రిటర్నింగ్ అధికారి నిబంధనలను సరిగా పరిశీలించకుండా వ్యవహరించి బీజేపీకి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పిటిషన్ దాఖలు చేయనున్నట్లు వెల్లడించిన రేవంత్ రెడ్డి, న్యాయపరంగా పోరాడి విజయం సాధిస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో కొందరు రాజకీయ నాయకులు, ఎన్నికల అధికారులు కలిసి కుట్ర పన్నారని కూడా ఆరోపించారు. పార్టీ విలీనాల అంశంపై స్పందిస్తూ, రాజ్యాంగం ప్రకారం రాజకీయ పార్టీలు విలీనం కావచ్చని, అయితే శాసనసభ ఫ్లోర్ విలీనం అనే అంశానికి చట్టపరమైన అవకాశం లేదని చెప్పారు. ఈ విధానాన్ని గతంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభించారని, ప్రస్తుతం బీజేపీ అదే విధానాన్ని అనుసరిస్తోందని వ్యాఖ్యానించారు పవన్ కళ్యాణ్ తెలంగాణలో పోటీ చేసే అంశంపై స్పందించిన సీఎం, ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎక్కడైనా పోటీ చేసే స్వేచ్ఛ ఉందన్నారు. పవన్ కళ్యాణ్‌కు కూడా పూర్తి స్వేచ్ఛ ఉందని, ఆయన రాజకీయ నిర్ణయాలు వ్యక్తిగత విషయమని పేర్కొన్నారు. గతంలో ఆయన సభకు అనుమతి నిరాకరించడంపై మాట్లాడుతూ, అది పూర్తిగా శాంతిభద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయమని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి అంశంలో కేంద్రంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజకీయ పోటీ ఎన్నికల వరకే పరిమితం కావాలని, అభివృద్ధి విషయంలో రాష్ట్రాలు, కేంద్రం సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల విషయంలో కేంద్ర సహకారం అవసరమని పేర్కొన్నారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి సంబంధించిన భూమి సమస్యపై కూడా ఆయన స్పందించారు. సుమారు 1,500 ఎకరాల భూమికి సంబంధించిన అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో చర్చించినట్లు తెలిపారు. జూలైలో రెండు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి

# 2029 లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండి' కూటమి ఆల్రెడీ గెలిచేసింది

మొదటి పేజీ తరువాయి – జరిగిన ఇండి కూటమిలో తాను చేసిన ప్రసంగాన్ని రాహుల్ గాంధీ శనివారం షేర్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఇండి కూటమిలో ఐక్యత ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అలాగే తాము 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోలేదని, 2029 ఎన్నికల్లో ఇప్పటికే విజయం సాధించామని ఆయన పేర్కొన్నారు.

**ప్రసంగాన్ని అనువాదం చేసిన రాహుల్**

ఇటీవల జరిగిన ఇండి కూటమి సమావేశంలో తాను హిందీలో ప్రసంగం చేశానని చెప్పారు. అయితే దానిని కూటమి మిత్రపక్షాలు అనువాదం చేయమని అడిగాయని అందుకే ఆ స్పీచ్?ను ట్రాన్స్లేట్ చేసి ఇవాళ అందిస్తున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. జూన్ 8న జరిగిన కూటమి సమావేశంలో 20 మందికి పైగా నాయకుల ప్రసంగాలు, వ్యాఖ్యలు విన్న తర్వాత చివరగా తాను ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. "భారతదేశ ఆలోచనా విధానం, దేశ ఆత్మ సంక్షోభంలో ఉన్నప్పుడు, వ్యవస్థలు హస్తగతం చేసుకున్నప్పుడు, ప్రజల గొంతుక అణచివేసినప్పుడు, ఐక్యతతో కూడిన ప్రతిఘటన మాత్రమే ప్రభావవంతంగా పనిచేస్తుంది. నేను మళ్లీ చెబుతున్నా, మేం 2024 ఎన్నికల్లో ఓడిపోలేదు. ఇక 2029 ఎన్నికల్లోనూ మేం ఇప్పటికే విజయం సాధించాం. ఐక్యంగా ఉండి ప్రజలను సంఘటితం చేస్తాం. అలాగే బీజేపీని, అది భారతదేశ వ్యవస్థలను తన గుప్పిట్లోకి తీసుకోవడంపై మేం ప్రతిఘటిస్తాం" అని ఇండి కూటమి మీటింగ్?లో తన హిందీ ప్రసంగాన్ని ట్రాన్స్లేట్? చేస్తూ రాహుల్? ఎక్స్?లో ట్వీట్ షేర్ చేశారు. అలాగే దేశ ప్రజలు ప్రస్తుతం అధికార ఎన్?డీఏపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, అది చూస్తే రానున్న 2029 పార్లమెంట్ ఎన్నికల్లో విజయం విజయం తమదే అని కూటమి పక్షాలతో రాహుల్ చెప్పారు. అయితే స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగకపోవడం వల్లే పోటీలో గెలవలేకపోతున్నామని అన్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నాయకులు ఐక్యంగా ఉండాలని గాంధీ పిలుపునిచ్చారు. కూటమిలోని అందరూ కలిసి నిలబడి ప్రతిఘటిస్తే, అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని సులభంగా ఓడించవచ్చని రాహుల్ అన్నారు.

**DMK దూరం!– అదంతా బీజేపీ ప్రచారం!**

ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ టీవీకేకు మద్దతు ఇవ్వడంతో ఇండి కూటమికి డీఎంకే దూరమైందని ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంగా దీనిపైనా రాహుల్ స్పందించారు. ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం లేదన్న అభిప్రాయాన్ని రాహుల్ తోసిపుచ్చారు. ఇదంతా బీజేపీ చేస్తున్న ఫేక్ ప్రచారం అని అన్నారు. 'ఇవి బీజేపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలు. ఇందులో ఏ మాత్రం నిజం లేదు. డీఎంకే విషయంలో నేను ఇప్పుడే హామీ ఇవ్వగలను. భారతదేశ భావనను కాపాడే విషయానికి వస్తే, ఈ కూటమిలో ఉన్న ప్రతి ఒక్కరూ కలిసి వస్తారని నాకు 100 శాతం నమ్మకం ఉంది' అని రాహుల్ పేర్కొన్నారు.

# నేడు సంతకాలు లేవు.. శాంతి ఒప్పందంపై ఇరాన్ స్పష్టం

టెహ్రాన్: అమెరికా -- ఇరాన్ శాంతి ఒప్పందం రానున్న 24 గంటల్లో ఖరారవుతుందని పాకిస్థాన్ ప్రకటించిన అనంతరం ఇరాన్ దానికి భిన్నంగా ఆదివారం ఎలాంటి సంతకాల కార్యక్రమం ఉండబోదని స్పష్టం చేసింది. దీనికి ముందు పశ్చిమాసియాలో నెలల తరబడి సాగుతున్న ఘర్షణను ముగించే శాంతి ఒప్పంద ముసాయిదాపై అమెరికా, ఇరాన్‌లు ఏకాభిప్రాయానికి వచ్చాయని, తుది ఒప్పంద పాఠం ఖరారైందని పాకిస్థాన్ ప్రధాని షెహబాద్ షరీఫ్ తెలిపినట్లు 'రాయిటర్స్' నివేదించింది. అలాగే రాబోయే 24 గంటల్లో ఎలక్ట్రానిక్ పద్ధతిలో సంతకాలు చేయడానికి పాకిస్తాన్ సన్నాహాలు చేస్తోందని కూడా షరీఫ్ పేర్కొన్నారు.



**యుద్ధాన్ని ముగించాల్సిన టైమైంది: ట్రంప్**

ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించాల్సిన సమయం ఆసన్నమైందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం చెప్పినట్లు ఆక్సియోస్ వార్తాసంస్థ శనివారం తెలిపింది. నెతన్యాహుకు ఫోన్ చేసిన ట్రంప్ అమెరికా, ఇరాన్ మధ్య కుదరనున్న ఒప్పందాన్ని గొప్ప ఒప్పందంగా అభివర్ణించినట్లు అమెరికా సీనియర్ అధికారి ఒకరిని ఉటంకిస్తూ ఆక్సియోస్ పేర్కొంది. ఇదే ఆ ఒప్పందం. ఇదో గొప్ప ఒప్పందం. ఈ యుద్ధానికి ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైంది అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఇరాన్ అణు కార్యక్రమం గురించి ఆ ఒప్పందంలో తప్పక ప్రస్తావించాలని ఆందోళన వ్యక్తం చేసిన నెతన్యాహు అమెరికా అధ్యక్షుడితో పెద్దగా వాదనకు దిగలేదని ఆ అధికారి చెప్పారు. ఇక ఒప్పందం జరగడం ఖాయమని, దాన్ని తాను అడ్డుకోలేనని బీబీ(నెతన్యాహు) గ్రహించి ఉంటారని ఆ అధికారి అన్నారు. తనకు మాట మాత్రమైనా చెప్పకుండా ఇరాన్‌తో అమెరికా ఒప్పందం కుదుర్చుకోవడం పట్ల నెతన్యాహు ఆశ్చర్యం వ్యక్తం చేశారని ఓ ఉన్నతస్థాయి వర్గం ఆక్సియోస్‌కు తెలిపింది.

**భారత నౌకపై దాడి అవాస్తవం: విదేశాంగ శాఖ**

భారత నావికా సిబ్బందితో వస్తున్న లియాకీ ఫ్రీడమ్ నౌకపై సైనిక దాడి జరిగినట్టు వస్తున్న వార్తలను శుక్రవారం భారత విదేశాంగ శాఖ ఖండించింది. అందులోని నావికా సిబ్బంది అంతా క్షేమంగా ఉన్నారని ధ్రువీకరించింది. లియాకీ ఫ్రీడమ్ నౌక మాస్టర్‌తో మాట్లాడామని, అందులోని సిబ్బంది అంతా క్షేమంగా ఉన్నారని, దానిపై దాడి జరిగినట్టు వచ్చిన వార్తల్లో నిజం లేదని చెప్పారని విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి తెలిపారు.

**నౌకలపై దాడికి మేం కారణం కాదు: ఇరాన్**

హోర్ముజ్ జలసంధిలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకలపై జరిగిన డ్రోన్ దాడి వెనుక ఇరాన్ ఉందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోపణలను భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తిరస్కరించింది. ఈ ఆరోపణలను నిరాధారం అని కొట్టి పారేసింది. అమెరికా మూడు భారతీయ నౌకలపై దాడులు చేసి, ముగ్గురు భారతీయ నావికులను పొట్టన పెట్టుకున్నదని పేర్కొన్నది.

## జీ7 వేదికగా మోదీ, ట్రంప్ భేటీ.. ఈ నెల 17న కీలక చర్చలు

మొదటి పేజీ తరువాయి –



కానున్నారు. జీ7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఈ నెల 17న వీరిద్దరి మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగనున్నట్లు వైట్‌హౌస్ శనివారం ధ్రువీకరించింది. పలు అంశాలపై ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆతిథ్యమిస్తున్న జీ7 సదస్సు జూన్ 15 నుంచి 17 వరకు జరగనుంది. ఈ సదస్సుకు భారత్‌ను అతిథ్య దేశంగా ఆహ్వానించారు. ఇందులో పాల్గొనేందుకు ఆరు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఫ్రాన్స్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో ఆయన ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల్లో పర్యటించనున్నారు. 2025 ఫిబ్రవరిలో ట్రంప్ తిరిగి అమెరికా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత మోదీ, ట్రంప్‌లు నేరుగా సమావేశం కానుండటం ఇదే తొలిసారి. ఈ భేటీలో ప్రధానంగా ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు, ఇంధన సహకారం, ప్రాంతీయ భద్రత వంటి అంశాలు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఈ సమావేశంలో తక్షణమే భారీ వాణిజ్య ఒప్పందాలు కుదిరే సూచనలు లేవని అమెరికా అధికారులు తెలిపారు. ఈ చర్చల అనంతరం అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ భారత్‌లో పర్యటించనున్నారు. ఇటీవల కాలంలో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు కొంత క్లిష్టంగా మారాయి. భారత ఎగుమతులపై అమెరికా విధిస్తున్న సుంకాలు, రష్యా నుంచి భారత్ ఇంధన కొనుగోళ్లు వంటి అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, ఒమన్ తీరంలో అమెరికా చేపట్టిన చర్యల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోవడంపై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో జరగనున్న ఈ భేటీ, ఇరు దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరించి, తిరిగి గాడిన పెట్టడానికి ఒక కీలక అవకాశంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!

మొదటి పేజీ తరువాయి –



ఇరాన్‌తో శాంతి ఒప్పందం కేవలం మరికొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశముందని ఆయనకు తెలిపినట్లు యాక్సియోస్ కథనం వెల్లడించింది. "ఇది మంచి ఒప్పందం.. యుద్ధాన్ని ముగించే సమయం వచ్చేసింది" అని నెతన్యాహుకు ట్రంప్ చెప్పినట్లు సమాచారం. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని ఇరు దేశాల అధికారులు చెబుతున్నారు. గతంలో ఇరాన్‌లో పాలన మార్పే లక్ష్యమని వాదించిన నెతన్యాహు.. ఇప్పుడు ట్రంప్ ముందుకు తీసుకెళుతున్న ఒప్పందాన్ని అడ్డుకోలేమనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇజ్రాయెల్ ఆందోళనలను ఒప్పందంలో పరిగణనలోకి తీసుకుంటారని ట్రంప్‌పై తనకు నమ్మకం ఉందని ఆయన చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ప్రతిపాదిత ఒప్పందంపై ఇజ్రాయెల్ పూర్తిగా సంతృప్తిగా లేదని సమాచారం. ఆంక్షల సడలింపుతో ఇరాన్ చమురు విక్రయాలు పెంచుకొని ఆర్థికంగా బలపడొచ్చని, అదే సమయంలో అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయకపోవచ్చని ఇజ్రాయెల్ వర్గాలు భావిస్తున్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ మాట్లాడుతూ.. అమెరికా తన ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందం కుదుర్చుకుంటున్నప్పటికీ ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణులు, అనుబంధ తీవ్రవాద సంస్థల విషయంలో తమ భద్రతా ఆందోళనలు కాపాడాలని ఆశిస్తున్నామని చెప్పారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం అమెరికా–ఇరాన్ మధ్య త్వరలో ఓ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరే అవకాశం ఉంది. ఇందులో 60 రోజుల కాల్పుల విరమణ, ఇరాన్‌పై ఆంక్షల సడలింపు, అణు కార్యక్రమంపై తదుపరి చర్చలకు మార్గం సుగమం చేసే అంశాలు ఉండనున్నాయి. అలాగే హర్మూజ్ జలసంధిని తిరిగి పూర్తిగా తెరవడం, ఇరాన్ పోర్టులపై అమెరికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది.

# రక్తపాతం చిందిస్తున్న 'డీసీ' ట్రైలర్.. హీరోగా లోకేశ్ కనగరాజ్ సంచలనం!

**ఇక తాజాగా రిలీజైన ట్రైలర్ ప్రారంభంలోనే కారులో ఒక మహిళ భయంతో కేకలు వేస్తున్న సన్నివేశం కనిపిస్తుంది.**




స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా నటిస్తున్న డీసీ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో క్రైమ్ యాక్షన్ సన్నివేశాలతో పాటు హీరోయిన్ వామికా గబ్బితో ఉన్న ఎమోషనల్ లవ్ డ్రామా కూడా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాకు అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. రాకీ, సాణికాయిదం, కెప్టెన్ మిల్లర్ వంటి సినిమాలను తెరకెక్కించిన అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇందులో లోకేశ్ కనగరాజ్ దేవదాస్ అనే పాత్రలో నటిస్తుండగా, వామికా గబ్బి చంద్ర పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచగా, తాజాగా వచ్చిన ట్రైలర్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. మానగరం సినిమాతో డైరెక్టర్ గా పరిచయమైన లోకేశ్ కనగరాజ్, ఆ తర్వాత ఖైదీ సినిమాతో మరో స్థాయికి చేరుకున్నారు. అనంతరం రజినీకాంత్, కమల్ హాసన్, విజయ్ వంటి స్టార్ హీరోలతో సినిమాలు తెరకెక్కించారు. చివరిగా ఆయన తెరకెక్కించిన కూలీ సినిమా మంచి వసూళ్లు సాధించింది. ప్రస్తుతం డైరెక్టర్ గా ఉన్న లోకేశ్ కనగరాజ్, డీసీ సినిమాతో హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాలో సంజనా, వామికా గబ్బి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వేలంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ అయిన గ్లింప్స్ వీడియోలో సంజనా సిగరెట్ తాగుతూ కనిపించగా, ఆ గదిలోకి లోకేశ్ ప్రవేశించే సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక తాజాగా రిలీజైన ట్రైలర్ ప్రారంభంలోనే కారులో ఒక మహిళ భయంతో కేకలు వేస్తున్న సన్నివేశం కనిపిస్తుంది. ఆ తర్వాత తుపాకీ కాల్పులు, రక్తపాతం, హై వోల్టేజ్ యాక్షన్ సీన్స్‌తో ట్రైలర్ మొత్తం ఉత్కంఠభరితంగా సాగుతుంది. డబ్బు కోసం తమ కుమార్తెను తప్పుదారి పట్టించే తల్లిదండ్రుల నుంచి చంద్రను దేవదాస్ ఎలా కాపాడతాడు అన్నదే సినిమా కథ అని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ట్రైలర్ చివర్లో ఆమె పేరు చంద్రరా.. అంటూ ఓ బూతు పదంతో ముగుస్తుంది. దాదాపు మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ ట్రైలర్‌లో అనేక అసభ్య పదాలు ఉండటంతో వాటిని మ్యూట్ చేశారు. దీంతో సినిమా మొత్తం ఎలా ఉండబోతుందనే ఆసక్తితో పాటు కొంత సందేహం కూడా అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.



# ఇండిపెండెంట్ మ్యూజిక్‌తోనూ అద్భుతాలు!

డిజిటల్ యుగంలో సక్సెస్ అవ్వడానికి ట్యాలెంట్ ఉంటే చాలు. ప్రత్యేకించి సినిమా రంగంలో స్థిరపడాలనుకునే వారికి డిజిటల్ మాధ్యమాలు ఎంతగా దోహదపడుతున్నాయో తెలిసిందే. ట్యాలెంట్ ను ప్రూవ్ చేసుకుంటూ ఒక్క వీడియో చేస్తే చాలు.. అది చేరాల్సిన వారికి చేరితో ప్రతిభను గుర్తించి పిలిచి మరీ అవకాశాలిస్తోన్న రోజులివి. ఈ మధ్య కాలంలో అలా వెలుగులోకి వస్తోన్న సంగీత దర్శకుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. ఇండిపెండెంట్ సంగీతానికి కూడా శ్రోతలను విశేషంగా అలరిస్తోంది. ఈ క్రమంలోనే ప్రముఖ సింగర్ కయాన్ ఇండిపెండెంట్ మ్యూజిక్ సాధిస్తున్న పురోగతి గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. స్వతంత్ర సంగీతానికి అద్భుతమైన సమయం నడుస్తోంది. గతంలో సినిమా పాటల నీడలో మరుగున పడిపోయిన ఇండిపెండెంట్ కళాకారులకు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తోందన్నారు. -మనం ఇప్పుడు గ్లోబల్ విలేజ్‌లో ఉన్నాం. ఇక్కడ సంగీతం ఒక ప్రాంతానికే పరిమితం కాదు. ఆధునిక బీట్స్ కలయికతో వస్తోన్న పాటలను ప్రపంచవ్యాప్తంగా ఆదరిస్తున్నారన్నారు. ఇలాంటి ఎలాంటి ఒత్తిళ్లకు గురవుతున్నారో కూడా వివరించారు. సింగర్‌ను , మ్యుజీషియన్‌ను ఒకే రకమైన శైలికి పరిమితం చేయాలని చూడటం సరికాదని కయాన్ అన్నారు. తాను ఎప్పుడూ రొటీన్ పద్ధతులకు లొంగిపోలేదని నచ్చిన రీతిలో ప్రయోగాలు చేయడానికే ఇష్టపడతానన్నారు. ఇండస్ట్రీ నిర్దేశించిన ఫార్ములాలను పాటించకుండా స్వంత అభిరుచితో చేసినప్పుడే నిజమైన కళాఖండాలు పుడతాయని కయాన్ వెల్లడించారు. కానీ స్వతంత్ర కళాకారిణిగా నిలదొక్కుకోవడం అంత సులభం కాదన్నారు. ఇందులో ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయి. వాటిని అధిగమించి ప్రయాణం చేయాల్సి ఉంటుందుందన్నారు. కానీ ప్రేక్షకుల నుంచి లభిస్తున్న స్పందన చూస్తుంటే? ఎలాంటి ఒత్తిళ్లు అయినా దాటొచ్చు. ఒక్క సక్సెస్ ఎంతో ఉత్సాహాన్ని నింపుతోందన్నారు. మారుతోన్న కాలానికి అనుగుణంగా శ్రోతలు కూడా కొత్త తరహా సంగీతాన్ని ఆస్వాదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇది తమలాంటి యంగ్ మ్యుజీషియన్లకు పెద్ద వరమని కయాన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం భారతీయ స్వతంత్ర సంగీతం ప్రత్యేక అస్తిత్వాన్ని సృష్టించుకుందని అంతా నమ్ముతున్నారు. వెస్ట్రన్ మ్యూజిక్‌ను అనుకరణతో పాటు, మూలాలను మర్చిపోకుండా కొత్తదనాన్ని జోడించడం వల్లే ఇండి మ్యూజిక్ ముమెంటం అందుకుందన్నారు. భవిష్యత్తులో ఈ రంగం మరిన్ని శిఖరాలను అధిరోహిస్తుందని సినిమా సంగీతంతో సమానంగా ఇండి మ్యూజిక్ కూడా రాజ్యమేలుతుందని అభిప్రాయపడ్డారు. కయాన్ వంటి కళాకారులు చూపిస్తున్న తెగువ , సృజనాత్మకత భారతీయ సంగీత రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోంది. పరిమితులకు తలొగ్గకుండా? తన గాత్రాన్ని ప్రపంచానికి వినిపిస్తున్న ఆమె ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఇండిపెండెంట్ మ్యూజిక్ ట్రెండ్ మాత్రమే కాదు. అది భారతీయ కళాకారుల స్వేచ్ఛకు చిహ్నమని కయాన్ మాటలు నిరూపిస్తున్నాయి

# ఆంధ్రావాలా ఫ్లాపవుతుందని ముందే తెలుసు!



టాలీవుడ్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై తీవ్ర నిరాశ మిగిల్చిన సినిమాల లిస్ట్ లో జూనియర్ ఎన్టీఆర్- పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన ఆంధ్రావాలా పేరు ఇప్పటికీ ప్రత్యేకంగా వినిపిస్తుంటుంది. 2004లో రిలీజైన ఈ సినిమా అప్పట్లో ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యంత హైప్ క్రియేట్ చేసిన ప్రాజెక్టలలో ఒకటిగా నిలిచింది. ఫస్ట్ లుక్ నుంచి ఆడియో వరకు అభిమానుల్లో విపరీతమైన అంచనాలు పెంచిన ఈ సినిమా, రిలీజ్ తర్వాత మాత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా మారింది. తాజాగా ఈ సినిమాపై ప్రముఖ ఎడిటర్ కె. మార్తాండ్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ఆంధ్రావాలా సినిమా అండర్ ప్రొడక్షన్‌లో ఉన్నప్పుడే ఇది వర్కౌట్ కావడం కష్టమని చెప్పాను. కానీ దర్శకుడు పూరీ జగన్నాథ్ వినలేదని చెప్పడం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఒక పెద్ద సినిమా నిర్మాణ దశలోనే దాని ఫలితం గురించి టెక్నీషియన్లు అంచనా వేయడం ఆసక్తికరంగా మారింది. ఇండస్ట్రీలోని చాలామందికి స్క్రిప్ట్ దశలోనే ఒక ప్రాజెక్ట్ భవిష్యత్తుపై క్లారిటీ వచ్చేస్తుందని ఇండస్ట్రీలో తరచూ అంటూంటారు. కొంతమంది డైరెక్టర్లు లేదా నిర్మాతలు కథ వర్కౌట్ కాదని భావిస్తే అక్కడికక్కడే ప్రాజెక్ట్‌ను నిలిపివేస్తారు. మరికొందరు షూటింగ్ ప్రారంభమైన తర్వాత లోపాలు గుర్తించి స్క్రిప్ట్‌లో మార్పులు చేస్తూ సినిమాను కొత్త దారిలో తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తారు. కానీ కొన్ని సందర్భాల్లో పరిస్థితులు పూర్తిగా చేతిలో లేకపోవడంతో టెక్నీషియన్లు కేవలం తమ బాధ్యతను పూర్తి చేయడానికే పరిమితమవుతారు. మార్తాండ్ వ్యాఖ్యలు కూడా ఇదే విషయాన్ని గుర్తు చేస్తున్నాయి. ఆయన చెప్పినట్లుగా, సినిమా ఫలితం ఎలా ఉండబోతుందో తెలిసినా, ఒకసారి భారీ స్థాయిలో షూటింగ్ ప్రారంభమైన తర్వాత దాన్ని ఆపడం సాధ్యం కాని పరిస్థితి ఏర్పడుతుంటుంది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో అభిమానుల అంచనాలు, నిర్మాతల పెట్టుబడులు, మార్కెట్ ఒత్తిళ్లు కలిసి నిర్ణయాలను ప్రభావితం చేస్తుంటాయి. ఆంధ్రావాలా విషయంలో కూడా అలాంటి పరిస్థితులే నెలకొన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆంధ్రావాలా ఫ్లాప్‌తో ముగిసిపోయిన ఈ కాంబినేషన్, దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ కలిసి టెంపర్ రూపంలో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా జూనియర్ ఎన్టీఆర్ కెరీర్‌కు కీలక మలుపుగా నిలిచింది. యాక్షన్, ఎమోషన్, డైలాగ్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న టెంపర్ భారీ విజయాన్ని అందుకుని ఎన్టీఆర్ ఇమేజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ముఖ్యంగా ఆ సినిమా తర్వాత ఎన్టీఆర్ ఎంపిక చేసుకున్న కథలు, నటనలో వచ్చిన మార్పు ఆయన కెరీర్‌ను కొత్త దిశగా మలిచాయి. ప్రస్తుతం మార్తాండ్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతుండగా, అభిమానులు మాత్రం ఆంధ్రావాలా నుంచి టెంపర్ వరకు ఈ కాంబో ప్రయాణాన్ని మరోసారి గుర్తుచేసుకుంటున్నారు.

# చిరంజీవి, విజయ్.. సర్ ప్రైజ్ కాల్!

**ఒక సీనియర్ నటుడిగా చిరంజీవి ఇచ్చిన ఈ బూస్టప్ విజయ్ కి ఎంతో బలాన్నిచ్చేదే. ప్రజా సేవలో విజయ్ మరిన్ని సక్సెస్ లు చూడాలని చిరంజీవి తన మనసులోని మాటను చెప్పారు.**




తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న విజయ్ కి ఇప్పుడు దేశవ్యాప్తంగా సినీ స్టార్స్ నుంచి విషెస్ అందుతున్నాయి. ఊహించని విధంగా మొదటి అడుగులోనే సీఎం సీటు ఎక్కి అందరిని ఆశ్చర్య పరిచిన విజయ్ తన స్టార్ హోదా ఏమిటో మరోసారి నిరూపించారు. ఇక మెగాస్టార్ చిరంజీవి ఫోన్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఒకరు వెండితెరను దశాబ్దాలుగా ఏలుతున్న హీరో అయితే, మరొకరు సినిమాల్లో సత్తా చాటి ఇప్పుడు ప్రజా క్షేత్రంలో కీలక పదవిలో ఉన్న నేత. 00:04 / 02:25 వీరిద్దరి మధ్య సాగిన ఈ ఆత్మీయ సంభాషణ తెలుగు, తమిళ రాష్ట్రాల్లో అందరి దృష్టిని ఆకర్షించింది. విజయ్ సీఎం అయ్యాక జరిగిన ఈ తొలి అధికారిక పలకరింపుకు ఇప్పుడు చాలా ప్రాధాన్యత పెరిగింది. విజయ్ పాలన దివంగత నేత ఎం.జి.ఆర్ గారి లాగే సాగాలని చిరంజీవి కోరుకున్నారు. ప్రజల కోసం చేసే పనుల్లో విజయ్ తనదైన ముద్ర వేయాలని, అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని చిరంజీవి అభినందించారు. ఒక సీనియర్ నటుడిగా చిరంజీవి ఇచ్చిన ఈ బూస్టప్ విజయ్ కి ఎంతో బలాన్నిచ్చేదే. ప్రజా సేవలో విజయ్ మరిన్ని సక్సెస్ లు చూడాలని చిరంజీవి తన మనసులోని మాటను చెప్పారు. అలాగే విజయ్ కూడా మెగాస్టార్ మీద తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇటీవల చిరంజీవి నటించిన "మన శంకర వర ప్రసాద్ గారు" సినిమా చూశానని విజయ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. చిరంజీవిని మళ్ళీ ఆ రేంజ్ పాత్రలో స్క్రీన్ మీద చూడటం చాలా హ్యాపీగా అనిపించిందని విజయ్ అనడం విశేషం. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి కూడా తన తోటి నటుడి సినిమా గురించి స్పెషల్ గా ప్రస్తావించడం ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తోంది. శుభాకాంక్షలతోనే ఆగిపోకుండా చిరంజీవి నెక్ట్స్ ప్రాజెక్టుల గురించి కూడా విజయ్ ఆరా తీశారు. ప్రస్తుతం కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మెగాస్టార్ చేస్తున్న కొత్త సినిమాకు విజయ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇండస్ట్రీ వ్యక్తులు ఇలాంటి ఉన్నత పదవుల్లో ఉన్నప్పుడు ఇలాంటి పలకరింపులు సినిమా రంగానికి ఒక రకమైన భరోసానిస్తాయి. భాష ఏదైనా ఒకరి సినిమాలను ఒకరు గౌరవించుకోవడం ఒక మంచి పద్ధతి. నిజానికి గతంలో కూడా తెలుగు, తమిళ స్టార్ల మధ్య మంచి బాండింగ్ ఉండేది. ఇప్పుడు విజయ్ ముఖ్యమంత్రి కావడంతో ఆ బంధం ఇంకా స్ట్రాంగ్ అయ్యే ఛాన్స్ ఉంది. చిరంజీవి, విజయ్ మధ్య జరిగిన ఈ టాక్ కేవలం రాజకీయ సంబంధం మాత్రమే కాదు, ఒక మంచి ఫ్రెండ్ షిప్ అని ఫ్యాన్స్ చెబుతున్నారు. పాలిటిక్స్ వేరైనా కళాకారులుగా వారి మధ్య ఉన్న రెస్పెక్ట్ ఏమాత్రం తగ్గలేదని ఈ ఇన్సిడెంట్ తో అర్థమవుతోంది. ఇక ఇద్దరు సూపర్ స్టార్లు ఇలా మాట్లాడుకోవడం అటు మెగా ఫ్యాన్స్ కి, ఇటు విజయ్ ఫ్యాన్స్ కి పెద్ద కిక్ ఇచ్చింది. రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు ఇంకా మెరుగుపడటానికి ఇలాంటి ఆత్మీయ కలయికలు బాగా హెల్ప్ అవుతాయి. మెగాస్టార్, సీఎం విజయ్ ల ఈ స్నేహం ముందు ముందు ఇంకెన్ని ఇంట్రెస్టింగ్ పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

# బ్లాక్ గౌనులో సెగలు పుట్టిస్తున్న రకుల్ ప్రీత్ సింగ్!

**అందులో భాగంగానే ఇన్స్టాగ్రామ్ వేదికగా తాజాగా పంచుకున్న ఈ అవుట్ ఫిట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది.**









ఇటీవల కాలంలో సెలబ్రిటీలు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా తన గ్లామర్ తో ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఒకవైపు సినిమా షూటింగ్ లతో ఎంత బిజీగా ఉన్నా మరొకవైపు ఫాలోవర్స్ ను, నెటిజన్స్ ను ఆకట్టుకోవడానికి ఇలా వరుస ఫోటోషూట్స్ తో సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రముఖ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ కూడా తన అందాల సోయగాలతో మరొకసారి అభిమానులను మైమరిపింపచేసే ప్రయత్నం చేసింది . బ్లాక్ అవుట్ ఫిట్ లో గ్లామర్ లుక్ ఇచ్చిన రకుల్.. అందులో భాగంగానే ఇన్స్టాగ్రామ్ వేదికగా తాజాగా పంచుకున్న ఈ అవుట్ ఫిట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఫ్యాషన్ ప్రియులకు ఇదొక ట్రెండీ ఔట్ఫిట్ గా నిలిచింది .అందులో గ్లామర్ వలకబోస్తూ షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇక ఈ బ్లాక్ గౌన్ కి పర్ఫెక్ట్ మ్యాచ్ అయ్యేలా సిల్వర్ కలర్ బ్లాక్ కలర్ ఫింగర్ రింగ్స్ ధరించిన ఈమె.. జుట్టును వేవ్ లా వదిలేసి సింపుల్ స్మైల్ తో ఆకట్టుకుంది. ముఖ్యంగా ఫ్రాక్ కి తగ్గట్టుగా బోసి నెక్ తో.. నడుము మీద చెయ్యి పెట్టి వయ్యారంగా ఫోటోలకు ఫోజులిచ్చింది. మరికొన్ని ఫోటోలలో సెల్ఫీతో ఆకట్టుకుంది. మొత్తానికి రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసిన ఈ ఫోటో గ్యాలరీ అభిమానులను ఆకట్టుకుంటుంది. థియేటర్లోకి వచ్చిన రకుల్ కొత్త సినిమా.. ఇదిలా ఉండగా ప్రస్తుతం బాలీవుడ్ లోనే వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా నటించిన చిత్రం పతి పత్నీ ఔర్ దో.. ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరో ఆయుష్మాన్ ఖురానా, రకుల్ ప్రీత్ సింగ్ , సారా అలీ ఖాన్, వామికా గబ్బిలు హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాను టీ సిరీస్, బి.ఆర్ స్టూడియోస్ బ్యానర్లపై రేణు రవి చోప్రా, కృష్ణన్ కుమార్ , భూషణ్ కుమార్ లు సంయుక్తంగా నిర్మించారు. రొమాంటిక్ కామెడీ డ్రామాగా వచ్చిన ఈ సినిమాకి ముదసర్ అజీజ్ దర్శకత్వం వహించారు. విజయ రాజ్, దుర్గేష్ కుమార్, దీపిక అమీన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ సినిమా. ఈ సినిమా మొదటి షో తోనే మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం విశేషం. రకుల్ ప్రీత్ సింగ్ కెరియర్.. కెరటం సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన రకుల్ ప్రీత్ సింగ్.. వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. తర్వాత పలువురు టాలీవుడ్ స్టార్ హీరోల సరసన నటించి భారీ పాపులారిటీ అందుకున్న ఈ బ్యూటీ.. కెరియర్ పీక్స్ లో ఉండగానే మన్మధుడు వంటి చిత్రంలో నటించి విమర్శలు ఎదుర్కొంది. ఇక ఇప్పుడు బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ బిజీగా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ అక్కడ వరుస విజయాలను అందుకుంటూ తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా తన నటనకు తగ్గట్టుగా అవార్డుల రూపంలో గౌరవాలను కూడా అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moosapet, Hyderabad, pin code 500018.